

ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి జయంతి

భైంసా, అక్టోబరు 2: పట్టణంలో బుధవారం భారతదేశ రెండవ ప్రధాని స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎనుపోతుల మల్లేశ్వర్,మున్సిపల్ కౌన్సిలర్ గౌతం పింగ్లె , సీనియర్ నాయకులు నిజాం వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు లాల్ బహాదుర్ శాస్త్రి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించారు. పార్టీ ప్రతినిధులు రావుల పోశెట్టి, గోపాల్ సూత్రావే, రేవాజీ నర్సయ్య, శ్రీనివాస్, కార్తీక్, కాసర్ల ప్రవీణ్, బండారి దీలిప్,మానిక్ దగ్దేతో పాటు పలువురు పాల్గొన్నారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవు : ఎస్పీ

భైంసా, అక్టోబరు 2 : చట్టాలను అతిక్రమిస్తూ చేతుల్లోకి తీసుకుంటే చర్యలు తప్పవని ఎస్పీ జానకీ షర్మిల హెచ్చరించారు. బుధవారం భైంసాలో చోటుచేసుకున్న ఘటనపై సాయంత్రం టౌన్ పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. కుభీర్ మండలానికి చెందిన ఒక అమ్మాయి, అబ్బాయికి సంబంధించి ఘటన చోటు చేసుకుందని వివరించారు. సంబంధిత ఘటనపై పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందన్నారు. ఘటన వివరాలు సేకరించే చర్యలు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. సంబంధిత ఘటనతో పాటు ఇతర ఎలాంటి అంశాలపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసినా, దుష్ప్రచారాలకు పాల్పడిన కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో 30 పోలీసు యాక్టు అమలులోనున్న దృష్ట్యా ఎవరు కూడా సంబంధిత యాక్టుకు విరుద్ధంగా వ్యవహరించరాదని సూచించారు. టౌన్ సీఐ గోపినాథ్‌తో పాటు పట్టణ పోలీసు అధికారులున్నారు.



మృత్యుతీరం స్నానఘట్టం

● రక్షణ చర్యలు లేక గోదావరిలో కలుస్తున్న భక్తుల ప్రాణాలు ● రక్షణ చర్యలు కరువు
● పట్టించుకోని అధికార యంత్రాంగం ● విషాదంతో వెనుదిరుగుతున్న భక్తులు

బాసర, అక్టోబర్, 2 : ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర గోదావరి తీరం భక్తులకు ప్రాణ సంకటంగా మారుతుంది. రక్షణచర్యలు లేక పుణ్యస్నానాలకు అని దిగిన భక్తుల ప్రాణాలు గోదావరిలో కలిసిపోతున్నాయి. వరుస ఘటనల చోటుచేసుకుంటున్న అధికార యంత్రాంగం మాత్రం చలించడం లేదు. దీంతో ప్రతి ఏడాది పదుల సంఖ్యలో ప్రాణాలు గోదావరి మింగేస్తుంది. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కావడంతో ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం వస్తుంటారు. మొదట గోదావరి నదిలోపుణ్య స్నానాలు ఆచరించడం ఆ తర్వాత అమ్మవారిని దర్శించుకోవడం ఇక్కడ ఆనవాయితీ. కాని అధికారుల నిర్లక్ష్యం మూలంగా బాసరకు వచ్చిన భక్తులు నది ఒడ్డున్నే ప్రమాదాల్లో చిక్కుకొని విషాదంతో వెనుదిరుగుతున్నారు. రూపాయల కోట్ల ఆదాయం ఉన్నా బాసర సరస్వతి దేవస్థాన అధికారుల గాని ఇతర అధికార యంత్రాంగం ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు..

వరుస ఘటనలు

బాసర గోదావరి తీరం నిత్యం విషాద ఘటనలతో వార్తల్లోకెక్కుతుంది. ఆత్మహత్యలు లేదంటే ప్రమాదవశాత్తు నదిలో మునిగిన ఘటనలే చోటుచేసుకుంటున్నాయి. భక్తులు పుణ్యస్నానాల కోసం నదిలో దిగి మృత్యువాత పడడం అందరిని కలిచివేస్తుంది. శుక్రవారం రోజు జయ అనే మహిళా భక్తురాలు స్నానం చేస్తూ మృతి చెందారు. ఆ మహిళతో పాటు ఉన్న మరో ఇద్దరు భక్తులు కూడా నీటిలో మునిగిపోతుండగా చివరిక్షణంలో తోటి భక్తులు రక్షించారు. ఈ ఘటన జరిగిన వారం రోజులు కూడా గడవక ముందే మరో భక్తుడు బుధవారం స్నానానికని దిగి నదిలో మునిగి మృతి చెందాడు. ఇవి ప్రమాదవశాత్తు ఘటనలయితే ఆత్మహత్య చేసుకునే ఘటనలు తరచుగా చోటచేసుకుంటున్నాయి.

రక్షణ చర్యలు కరువు

స్నాన ఘట్టాల వద్ద నిత్యం వేలాది మంది భక్తులు గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. స్నాన ఘట్టాల వద్ద మాత్రం అసలు భద్రతా చర్యలు చేపట్టడం లేదు. ప్రస్తుతం నది నిండు కుండలా పూర్తిస్థాయి నీటిమట్టంతో కళకళలాడుతుంది. ఏ కొంచెం పొరపాటున నీటిలోజారిన వ్యక్తులు ప్రాణాలతో బయటపడే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో అక్కడ ఏమైనా రక్షణ చర్యలు చేపడితే కొంత వరకు ప్రమాదాలు నివారించే అవకాశం ఉంటుంది. భక్తుల నుంచి రూపాయల కోట్ల ఆదాయం వస్తున్నప్పటికి దేవ స్థాన అధికారులు ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో పనిచేసిన జిల్లా కలెక్టర్‌లు, పోలీసు ఉన్నతాధికారులు ప్రమాద ఘటనలు జరిగినప్పుడు రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించినా దేవస్థాన అధికారులు మాత్రం ఖాతరు చేయడం లేదు. దీంతో ప్రమాదాలు కొనసాగుతున్నాయి.

ఈ చర్యలు చేపడితే...

● స్నానఘట్టాల వద్ద ముందు జాగ్రత్త చర్యలు చేపడితే కొందరి ప్రాణాలైన రక్షించే అవకాశం ఏర్పడుతుంది. నది తీరంలో దాదాపు 500 మీటర్ల సుదీర్ఘ పొడవు స్నాన ఘట్టాలున్నాయి. కొన్ని స్నాన ఘట్టాలు వినియోగంలో లేవు. ఆ ఘట్టాల వద్ద స్నానాలకు దిగి అక్కడ పేరుకపోయిన బురద కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

● వినియోగంలో లేని స్నాన ఘట్టాల వద్ద భక్తులు లోనికి వెళ్లకుండా ఇనుపకంచెలను ఏర్పాటు చేయాలి. భక్తుల రద్దీ అధికంగా ఉండే శివాలయం స్నానఘట్టం, గోదావరి వంతెన వద్ద గల స్నాన ఘట్టం వద్ద భక్తులు లోనికి వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఉంచాలి. ఆడియో సిస్టమ్‌తో భక్తులు లోనికి వెళ్లకుండా ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేసే విధంగా మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.

● ఉదయం నుంచి సాయంత్రం వరకు స్నాన ఘట్టాల వద్ద కనీసం ఒకరిద్దరు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి.

● భక్తులు స్నానాలు చేసే ప్రదేశం వద్ద ప్రమాదవశాత్తు జారిన లోనికి వెళ్లి మునగకుండా ఇనుప కంచెలను ఏర్పాటు చేయాలి

● స్నానఘట్టాల వద్ద చోరీల ఘటనలు కూడా అధికంగా నమోదవుతున్నాయి. మెట్లపై భక్తులు ఉంచిన నగదు, సెల్‌ఫోన్‌లు చోరీకి గురవుతున్నాయి. అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

తాజాగా ఒకరి మృతి

గోదావరిలో స్నానాల కోసం నదిలో దిగి నెల్లూరు జిల్లా లింగసముద్రం గ్రామానికి చెందిన వంగదారి అద్రత్ (50) అనే వ్యక్తి మృతి చెందారు. మేస్త్రీ పనికోసం బాసర వచ్చిన ఆయన స్నానం కోసం నదిలోదిగుతూ ప్రమాదానికి గురయ్యాడు. నీరు ఎక్కువగా ఉండడంతో నీట మునిగి ప్రాణాలు విడిచాడు. గజ ఈతగాళ్లతో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 15 రోజుల్లో కుమార్తె పెళ్లి ఉందని ఇంతలో ఈ ఘోరం జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

ట్రిపుల్ ఐటీలో బతుకమ్మ వేడుకలు

● ఆరున్నర వేల మంది విద్యార్థులతో మార్మోగిన క్యాంపస్


బతుకమ్మ పాటలపై విద్యార్థుల నృత్యాలు

బాసర, అక్టోబర్, 2 : బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో బుధవారం బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. క్యాంపస్‌లోని ఆరున్నర వేల మంది విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. బతుకమ్మ ఆట పాటలతో క్యాంపస్ అంతా ప్రతిధ్వనించింది. వైస్ చాన్సలర్ వెంకటరమణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం కంటే ముందు వైస్ చాన్సలర్ వెంకటరమణ మీడియాతో మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.

వెబ్‌సైట్‌లో డీఎస్సీ ధ్రువపత్రాల సమాచారం : డీఈవో

ముథోల్, అక్టోబరు 2 : ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ ధ్రువ పత్రాల పరిశీలన సమాచారం నిర్మల్ డీఈవో వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం థామస్ స్కూల్‌లో నిర్వహించిస్తున్న ధ్రువ పత్రాల పరిశీలన కేంద్రం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సందేహాలుంటే టెక్నికల్ టీంను సంప్రదించాలన్నారు. ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన నిశితంగా చేయాలని సూచించారు. ఒరిజినల్స్‌తో పాటు జిరాక్స్ కాపీ సెట్లతో రావాలన్నారు.


సూచనలిస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

రైతుహామీల సాధన దీక్ష విజయవంతం

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 2 : కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీల సాధనకు హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన దీక్ష విజయవంతమైందని బీజేఎల్పీ, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో హామీ దీక్ష విజయవంతానికి సహకరించిన పార్టీ శ్రేణులు, నాయకులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో ప్రజాపక్షాన ప్రభుత్వంపై పోరాడేందుకే సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తాం


చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

భైంసా, అక్టోబరు 2 : ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో బాసటగా నిలుస్తామని ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి వెల్లడించారు. బుధవారం భైంసాలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు చేయంచుకవచ్చిన ఆర్థిక సహాయపు చెక్కులను పంపిణీ చేశారు. వైద్య సేవల విషయంలో ఎవరు కూడా ఆర్థికపరమైన ఇబ్బందుల బారిన పడకుండా ఉండేందుకు సహాయ,సహాకారాలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతి, ప్రాంతాల ప్రగతికి ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిందె ఆనంద్‌రావ్ పాటిల్, మాజీ డైరెక్టర్ తోట రాము, కుభీర్ మండల రంగశివుని గ్రామ మాజీ సర్పంచ్ దత్తురామ్ పాటిల్,మాలేగామ్ మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మైనార్టీ ప్రతినిధులు షేక్ అంజాద్, ఫారుఖ్ అహ్మద్‌తో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ పొందిన బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికీ ఫ్యామిలీ డిజిటల్ కార్డు

● ఆరోగ్య కార్డు అందులోనే ● నేటి నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద సర్వే ● ప్రత్యేక అధికారి ఇలంబరిది

నిర్మల్, అక్టోబరు 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇక అందుబాటులోకి రానుంది. పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి ఆ తర్వాత అన్ని గ్రామాలు, పట్టణాల్లో సర్వే చేసిన అనంతరం అన్ని కుటుంబాలకు డిజిటల్ కార్డులు అందజేయనున్నారు. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి జిల్లాలో మున్సిపల్ కేంద్రాల్లో ఒక వార్డు చొప్పున మండలాల్లో నియోజకవర్గానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేశారు. ఇందుకు సంబంధించి సర్వే నిర్వహించే అధికార యంత్రాంగాన్ని కూడా ప్రభుత్వం ఖరారు చేసింది.

నేటి నుంచి సర్వే ప్రారంభం...

గురువారం నుంచి డిజిటల్ ఫ్యామిలీ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రారంభించారు. నిర్మల్ జిల్లాకు సంబంధించి నిర్మల్ పట్టణంలోని 42 వార్డు చింతకుంట వాడ, మండలంలోని డ్యాంగాపూర్ గ్రామాన్ని ఎంపిక చేశారు. ఖానాపూర్ పట్టణంలోని 7వ వార్డు పద్మావతి నగర్ మండలంలోని కొత్తపేట గ్రామాలను ఖరారు చేశారు. అలాగే భైంసా పట్టణంలోని 24వ వార్డు మండలంలోని హస్గుల్ గ్రామాలను ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే కోసం ఎంపిక చేశారు. ఇక్కడ పైలెట్ ప్రాజెక్టు కింద పూర్తి చేసి డిజిటల్ కార్డులు అందజేస్తారు. సాధ్యాసాధ్యాలను పరిశీలించిన అనంతరం జిల్లా అంతటా సర్వే చేపట్టనున్నారు.

ప్రత్యేక అధికారిగా ఇలంబరిది...

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే నిర్వహణకు సంబం ధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక అధికారిగా సీనియర్ ఐఏఎస్ అధికారి ఇలంబరిదిని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఆయన గురువారం ఉదయం నిర్మల్‌కు చేరుకుంటున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గ్రామాల్లో సర్వే తీరును పర్యవేక్షించనున్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న సర్వేకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది.


ప్రత్యేక అధికారి ఇలంబరిది

..సర్వేను పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, అక్టోబరు 2 : డిజిటల్ కార్డుల సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిజిటల్ కార్డుల సర్వేపై సంబంధిత అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రేపటి నుండి చేపట్టనున్న డిజిటల్ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. సర్వేలో భాగంగా ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతీ ఒక్కరికి డిజిటల్ నెంబర్‌ను కేటాయించడంతో పాటు కుటుంబానికి కలిపి ఒక నెంబర్‌ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంటిలోని పెద్ద వయసు అయిన మహిళను యజమానిగా గుర్తించాలన్నారు.

రేపటి నుంచి డిజిటల్ సర్వేను మొదలు పెట్టి ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రామం, ఒక వార్డులో పైలెట్ ప్రాజెక్టుగా సర్వే చేపట్టాలని సూచించారు. రోజు వారీగా నిర్వహించిన డిజిటల్ సర్వేకు సంబంధించిన నివేదికలను తమకు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వేకు సంబంధించి నిర్మల్, ముథోల్ నియోజకవర్గాలకు ఆర్డీవోలు, ఖానాపూర్ నియోజకవర్గానికి జడ్పీ సీఈవో నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్‌లు, డీఆర్‌వో భుజంగ్ రావు, డీపీవో శ్రీనివాస్, ఈడీఎం నదీం, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్ పాటిల్

భైంసా, అక్టోబరు 2 : పితృవియోగం పొందిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ముథోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ , మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ పరామర్శించారు. బుధవారంహైదరాబాద్‌లోని కొండపూర్‌లో గల మంత్రి ఉత్తమ్ నివాస గృహానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే పాటిల్ ఇటీవల మృతి చెందిన ఆయన తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఓదార్చారు.


మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ముథోల్ మాజీ ఎమ్మెల్యేనారాయణరావ్ పాటిల్

సంక్షిప్త సమాచారం

మద్యానికి భార్య డబ్బులు ఇవ్వలేదని చెరువులో దూకి వృద్ధుడి ఆత్మహత్య

లోకేశ్వరం, అక్టోబరు 2 : మద్యం సేవించడానికి బానిసైన వృద్ధుడు మద్యం కొనుగోలు చేసేందుకు భార్య డబ్బులు ఇవ్వలేదని మనస్తాపంతో వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన లోకేశ్వరం మండలంలో జరిగింది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... గడ్‌చందా గ్రామానికి చెందిన ఒలపు ముత్యం(60) తాగుడికి బానిసై నిత్యం డబ్బుల కోసం భార్యను వేధించేవాడని తెలిపారు. మంగళవారం ఉదయం డబ్బుల విషయంలో భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయాడని, బుధవారం ఉదయం గడ్‌చందా సమీపంలోని గోవింద్ చెరువులో మృతుడి శవాన్ని గుర్తించినట్లు తెలిపారు. సంవత్సరం క్రితం ఇలాగే మద్యం కొనుగోలుకు డబ్బులు ఇవ్వాలంటూ భార్యని వేధించగా ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని అన్నారు. మృతుడి భార్య నాగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య


బాలాజీ(ఫైల్)

తానూర్, అక్టోబరు 2 : మండల కేంద్రమైన తానూర్‌లో బుధవారం అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు...పోలీసుల వివరాల ప్రకారం..మృతుడు బాలాజీ (35) 20 ఎకరాల చేనుని కౌలుకి తీసుకొని అందులో సోయ పంట వేయగా పంట చేతికి వచ్చే సమయంలో అధిక వర్షాలు పడడంతో పంట నేల మట్టమయి అధిక దిగుబడి రాదేమోననే అనుకొని, తెచ్చిన అప్పులు ఎలా కట్టాలో తెలియక మనస్థాపానికి గురయి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి ఒక కొడుకు, కూతురుంది. భార్య జాదవ్ రూప ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

కుంటాల, అక్టోబర్, 2: ప్లాస్టిక్ వాడకం వలన ప్రజలకు వివిధ రకాల భయంకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని డీపీఓ శ్రీనివాస్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండలంలోని ఓలా గ్రామంలో మహిళా సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత సంపూర్ణ ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. అలాగే భోజనానికి, టిఫిన్‌కు పేపర్‌ప్లేట్ల బదులు స్టీల్ ప్లేట్లను వాడాలని సూచించారు. సంఘం ఆధ్వర్యంలో 300 స్టీల్ ప్లేట్లను, గ్లాసులను సమకూర్చుకున్నారు.

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10 …
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30 …
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20
సినీటౌన్ - మియాపూర్ …

MASS JATHARA



వరంగల్		
రాధిక ఎ/సి - వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	వెంకటేశ్వర - తిరుమలగిరి
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	సుజన 70 - చిట్యాల
ఎస్2 ఎ/సి - వరంగల్	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - వలిగొండ
అమృత 70 - హన్మకొండ	రాజశ్రీ సినిమా - రాయకల్	లక్ష్మి - యాదగిరిగుట్ట
శ్రీదేవి - హన్మకొండ	**నిజామాబాద్**	లక్ష్మి 70ఎంఎం - మాల్
సూర్య క.మం. - మహబూబాబాద్	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
దేవి 70 - జనగాం	విజయ - నిజామాబాద్	MRR సాయిరాం - పోచంపల్లి
భవాని 70 - కాజీపేట్	గీత - నిజామాబాద్	సత్యనారాయణ - చండూర్
జయశ్రీ - నర్సంపేట్	వేణు - నిజామాబాద్	పద్మావతి పి.పా - దామరచర్ల
ఊర్వశి - భూపాలపల్లి	సినిమాస్ - ఆర్మూర్	తారా సినిమా - మోత్కూర్
రామకృష్ణ - తొర్రూర్	వి.శాంతి - కామారెడ్డి	**ఆదిలాబాద్**
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	వెంకటేశ్వర - బోధన్	నటరాజ్-ఆదిలాబాద్
తిరుమల ఎ/సి - ములుగు	మహేశ్వరి - బాన్సువాడ	జెమిని - మంచిర్యాల
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	బృందావన్ - ఆర్మూర్	శ్రీనివాస - మంచిర్యాల
సూర్య క.మం. - నెక్కొండ	పరమేశ్వర - బిచుకుంద	తిరుమల - నిర్మల్
తిరుమల 70 - పాలకుర్తి	సుదర్శన్ - భీంగల్	బాలాజీ - బెల్లంపల్లి
నారాయణ 70 - హసన్‌పర్తి	వెంకటేశ్వర - పిట్లం	మహానంది - లక్సెట్టిపేట
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	రాఘవేంద్ర - జెన్నారం
మోహన్ ఎ/సి - కె.సముద్రం	వెంకటేశ్వర - దర్పల్లి	శ్రీనివాస్ - చెన్నూర్
జయ డీలక్స్ - పరకాల	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్	పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్
భారతీయ - వర్ధన్నపేట్	**మహబూబ్‌నగర్**	**మెదక్**
శారద క.మం - కమలాపూర్	తిరుమల - మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ 70 - మెదక్
వెంకటేశ్వర - ఏటూరునగరం	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	బాలాజీ - సిద్దిపేట
ఖమ్మం	రామకృష్ణ - షాద్‌నగర్	సితార 70 - సంగారెడ్డి
శ్రీతిరుమల - ఖమ్మం	శ్రీనివాస 70 - వనపర్తి	రుక్మిణి - సంగారెడ్డి
పూర్ణ - కొత్తగూడెం	మల్టీప్లెక్స్ - గద్వాల్	మహేశ్వరి - సదాశివపేట్
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మనోహర్ - నారాయణపేట్	జ్యోతి - సదాశివపేట్
సాయిబాలాజీ - సత్తుపల్లి	శ్రీనివాస 70 - జడ్చర్ల	మహేశ్వరి - జహీరాబాద్
వెంకటేశ్వర - పాల్వంచ	శ్రీసాయిరాం - అచ్చంపేట్	సంతోష్ ఎ/సి - గజ్వేల్
సత్యభాస్కర్ - మణుగూరు	రవి 70 - నాగర్‌కర్నూలు	సాయి డీలక్స్ - నర్సాపూర్
కళాంజలి - ఇల్లందు	పరమేశ్వరి - కొత్తకోట	వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర	పార్థసారథి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట	శివసాయి ఎ/సి - ఐజా	శ్రీనివాస ఎ/సి - దుబ్బాక
రఘు పి.పా - చెర్ల	వెంకటరామ - మక్తల్	**రంగారెడ్డి**
వాసవి 70 - వైరా	వెంకటేశ్వర - పెబ్బేరు	తిరుమల - ఆందూరు
బాలాజీ - దమ్మపేట్	వెంకటేశ్వర - కొల్లాపూర్	సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీదుర్గ 70 - బోనకల్	రాఘవేంద్ర - దేవరకద్ర	శ్రీ భవాని - పరిగి
వెంకటరమణ - తల్లాడ	వెంకటేశ్వర - ఆమనగల్	వెంకటేశ్వర - చేవెళ్ళ
లక్ష్మీనరసింహ - ఎన్కూర్	శ్రీనివాస - కడ్తాల్	సాయిబాబా 70 - శంకర్‌పల్లి
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు	వనయాంబ - ముక్తిపాడ్	**రాయచూర్**
సాయిబాలాజీ - నేలకొండపల్లి	**నల్గొండ**	పద్మనాభ - రాయచూర్
కరీంనగర్	నటరాజ్ - నల్గొండ	పూర్ణిమ - రాయచూర్
మమత - కరీంనగర్	రాఘవ - మిర్యాలగూడ	మీరజ్ సినిమాస్ - రాయచూర్
ప్రతిమ - కరీంనగర్	విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	చంద్రహాస్ - గంగావతి
శ్రీనివాస - కరీంనగర్	శ్రీనివాస - కోదాడ	కూడలి సంగమేశ్వర - సింధనూర్
శ్రీనివాస - గోదావరిఖని	GHR కాంప్లెక్స్ - కోదాడ	శివే 70 ఎ/సి - కొప్పల్
బాలాజీ - జగిత్యాల	విష్ణురాం సినిమాస్ - కోదాడ	లక్ష్మి 70ఎంఎం - కర్గిగి
విమల్ ఎ/సి - సిరిసిల్ల	నవ్య ఎ/సి - సూర్యాపేట	లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
సంగీత ఎ/సి - పెద్దపల్లి	తిరుమల - సూర్యాపేట	భరత్ ఎ/సి - దేవదుర్గ్
లక్ష్మి ఎ/సి - కోరుట్ల	వసుంధర - భువనగిరి	విజయ్ ఎ/సి - మస్కి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	వెంకటేశ్వర - నకిరేకల్	S.A టాకీస్ - పొట్నల్
SR శ్రీనివాస - మంథని	సాయిబాబా - హుజూర్‌నగర్	మారుతి ఎ/సి - కుస్టిగి
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి	మనోజ్ - దేవరకొండ	అపర్ణ 70 - మాన్వి
అన్నపూర్ణ - హుజూరాబాద్	శ్రీనివాస - చౌటుప్పల్	ఎంపైర్ థియేటర్ - లింగ్‌సూర్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట	అచ్చిరెడ్డి 70 - హాలియా	నంది 70 - కనకగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30am

జిఎస్ఎమ్ - మదీనగూడ 2.00pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm	ఏంజెలర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్2 ఎ/సి - వరంగల్	బృందావన్ - ఆర్మూర్	భువనేశ్వరి - ఐజా	వెంకటరమణ - జడ్చర్ల
వేణుమాల్ - నిజామాబాద్	రామ ఎ/సి - వనపర్తి	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	తిరుమల - గజ్వేల్
సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస - నర్సాపూర్	శ్రీదేవి 70 - కొత్తకోట	మీరజ్ - రాయచూర్


SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619

రేపే బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15	తాళ్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45	సంధ్యా - శాలిబండ 10.30,2.30,4.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10,4.40,7.50,11.05	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.05,1.10,4.15,7.25,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.45,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.45	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 11.00,1.00,4.00,10.45
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.35,4.20,7.20,10.45	ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
గలేరియా - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.50,10.50
బికాస్ - హైటెక్‌సిటీ	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35,7.30,10.25	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్		శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00,9.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్		షా థియేటర్స్ - చింతల్ 11.30,6.30,9.45
ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి		
అట్రియమ్ - గచ్చిబౌలి		
ఎస్2 హోమ్ - మల్లాపూర్		
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్		
ఎం.పి మాల్ - కాచిగూడ		

'జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఉపాధి కల్పించాలి'

తలమడుగు, అక్టోబరు 2: జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో ఉపాధి కల్పించాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ గ్రామసభలో వచ్చే వేసవిలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. ఉపాధిపథకంలో 52 రకాల పనులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ పనుల్లో రైతులకు,కూలీలకు ఉపయోగపడే పనులు చేపట్టలన్నారు. గ్రామ ప్రజలు ఇచ్చే సూచనలు పాటించాలని కోరారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 4.15pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 7.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనాగూడ 10.30am
INOX నెక్లెస్ సత్వ - కావాడిగూడ 10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా 10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.00pm
టివోలి - సికింద్రాబాద్ 4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఇనోర్బిట్ మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
బికాస్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టీజ్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	షా థియేటర్స్ - చింతల్

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

వెంకటరామ - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	పూర్ణిమ - రాయచూర్
PVR వేణుమాల్ - నిజామాబాద్	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి	మంజునాథ్ - సింధనూర్
PVR సినిమాస్ - ఆర్మూర్	రామ 70ఎంఎం - వనపర్తి	కనకదుర్గ - గంగావతి

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

గాంధీజీ బాటలో నడవాలి: ఎంపీ

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: ఆదిలాబాద్‌లోని గాంధీ చౌక్ సుందీకరణ కోసం తమవంతు కృషి చేస్తామని ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్, ఆదినాథ్, లాలా మున్న, ప్రవీణ్, జోగు రవి పాల్గొన్నారు.

నార్నూర్: మహాత్మాగాంధీ బాటలో అందరు నడవాల్సిన ఆవశ్యకత ఉందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రంసుగుణక్క అన్నారు. గాదిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు.

నార్నూర్: మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర కార్యదర్శి సర్పంచ్‌ల సంఘం నాయకులు బి. గజానంద్‌నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నదన్నారు.

ఉట్నూర్ : అహింసాయుత మార్గాన్ని అనుసరించి దేశానికి స్వాతంత్ర్యాన్నితెచ్చి పెట్టిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా అన్నారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ చారులత రాథోడ్ స్వగృహంలో గాంధీజి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీచైర్మన్ రాథోడ్‌జనార్ధన్, మాజీ జడ్పీటీసీల రాథోడ్‌చా రులతలు మాట్లాడారు.


నివాళులర్పిస్తున్న ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల్

ఆదిలాబాద్ రూరల్: మహాత్మా గాంధీజీ సూచించిన ప్రకారం అహింస మార్గం ద్వారానే శాంతిని స్థాపించవచ్చని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి కమిషనర్ ఖమర్ అహ్మద్‌తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బజార్‌హత్నూర్: మండలంలోని పరిధిలోని యువత గాంధేయ మార్గంలో నడుచుకోవాలని ఎంపీవో మహేందర్ రెడ్డి అన్నారు. డేడ్రా గ్రామ పంచాయ తీలో పంచాయతీ కార్యదర్శి సాయికృష్ణ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

భీంపూర్: మండలంలోని పిప్పల్‌కోటిలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీంపూర్ ఎస్‌ఐ మహ్మద్ ఖలీం, కాంగ్రెస్ నాయకులు దాసరి రమేష్, జలిగిరి మల్లేష్, రేణికుంట్ల శ్రీనివాస్, జతల విఠల్‌నివాళులర్పించారు.

మావల: తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమాలలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు గేడం సుమన్ బాయి, లక్ష్మీబాయి, పాల్గొన్నారు.

తాంసి: ఆర్ఐ సంతోష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ దారవేణి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఇచ్చోడ: కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు మహిమూద్‌ఖాన్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బోథ్: మండలంలో బుధవారం మాజీ ప్రధానమంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం మార్కెట్ కమిటీ ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు.

గుడిహత్నూర్ : కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా వేడుకలను నిర్వహించారు. నాయకులు మాల్యాలకరుణాకర్ పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సుగుణక్క

తెలంగాణ ప్రజాఫ్రంట్ కరపత్రాల విడుదల

ఉట్నూర్, అక్టోబరు 2: 2010 అక్టోబర్ 9న తెలంగాణ ప్రజాఫ్రంట్ ఆవిర్భవించిందని తెలంగాణ రాష్ట్ర కో-కన్వీనర్ బానోత్‌రామారావ్, నేతావత్ రాందాస్‌లు అన్నారు. నిర్బంధాలను ఎదురిస్తూ తెలంగాణ సాధించే వరకు తెలంగాణ ప్రజాఫ్రంట్ రాజీలేని పోరాటం కొనసాగించిందని పేర్కొన్నారు. ఉద్యమకాలంలో తెలంగాణ ప్రజాఫ్రంట్ అధ్యక్షులు ఆకుల భూమయ్య, పులిమామిడి మద్దిలేటిలు రాజ్య నిర్బంధానికి బలయ్యారన్నారు. కార్యక్రమంలో బానోతుజగన్‌నాయక్, దిలీప్‌చౌహాన్, జేపీ నాయక్, వీరయ్య, బండివిజయ్‌కుమార్, జాదవ్‌గోవింద్, ఆర్ గణేష్, జాదవ్‌గణేష్‌మహారాజ్,ఆర్ దేవిదాస్, పవర్‌దేవిదాస్, జే.వినోద్, చవాన్‌రవి, గోవింద్,లాల్‌సింగ్ పాల్గొన్నారు.

అట్టహాసంగా కల్చరల్ ఫెస్ట్


ఉట్నూర్‌లో బాలికలు ప్రదర్శించిన నృత్యం

ఉట్నూర్, అక్టోబరు 2: ఉట్నూర్ మండల కేంద్రంలోని పూలాజిబాబా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థుల కల్చరల్ ఫెస్ట్ అట్టహాసంగా జరిగింది. బుధవారం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ గండికోట మొగిలి, ఎస్సై మనోహర్, విద్యా సంస్థల డైరెక్టర్ రాథోడ్‌రితేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ గండికోట మొగిలి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటేనే భవిష్యత్తు బంగారంగా ఉంటుందన్నారు. ఎస్సై మనోహర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ అలవాటు విద్యార్థులను చెడువైపు లాక్కెల్లుతుందని విచారం వ్యక్తం చేశారు. సెల్‌ఫోన్ వైజ్ఞానిక విషయాల కోసం మాత్రమే ఉపయోగించాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ రాథోడ్‌రితేష్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో పుస్తకాలతో పోటీపడాలని అన్నారు. కార్యక్రమంలో డిగ్రీ ప్రిన్సిపల్ అన్నెడ మల్లారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శేషు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న డిగ్రీ లెక్చరర్

ఉట్నూర్, అక్టోబరు 2: వృక్షశాస్త్రంలో మొక్కల పెరుగుదల అనే అంశంపై మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ మరడా శ్రీనివాస్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మండల కేంద్రంలోని కేబీ ప్రాంగణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2014 నుంచి ఆయన బాటనీ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అంతకు ముందు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ బాటనిలోమొక్కల పెరుగుదల ఖనిజ పోషణ పై ఉపయోగకర సూక్ష్మజీవుల ప్రభావం అనే అంశం పై రాజ స్థాన్‌లోని సన్‌రైస్ యూనివర్సిటీలో మంగళవారం డాక్టరేట్ పట్టాను యూనివర్సిటీ డీన్ సభ్యుల చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు.

టోల్‌ప్లాజా ఉద్యోగులను ఎన్‌హెచ్‌ఏఐ ఉద్యోగులుగా గుర్తించాలి

నేరడిగొండ, అక్టోబరు 2: రోల్‌మామడ టోల్‌ప్లాజా ఎంప్లాయిస్ అండర్వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని టోల్‌ప్లాజా కాంప్లెక్స్ యూనియన్ అధ్యక్షుడు నక్కలక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్‌లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటీకరిస్తున్నది. అందులో భాగంగా జాతీయ రహదారులను టోల్ ఆపరేట్ ట్రాన్స్‌పార్ పేరుతో కంపెనీలకు నిర్ణీత కాలానికి అప్పచెప్పే ఒప్పందాన్ని చేసుకుంటున్నది. ఇందులో రోల్ మామడ టోల్‌ప్లాజా కూడా ఉన్నది. టియోటిని అమలు చేసే ముందు టోల్‌ప్లాజాలో పనిచేస్తున్న ఉద్యోగులను కార్మికులను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగులుగా తీసుకోవాలని వారన్నారు. ఇందులో టోల్‌ప్లాజా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నక్కలక్ష్మణ్ రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి షేక్ అహ్మద్,ఉపాధ్యక్షులు గోవన్‌సింగ్, రమేష్, నాయకులు సురేందర్‌సింగ్‌ఉన్నారు.

కూతురు జన్మదినం.. పేదలకు అన్నదానం


అన్నదానం చేస్తున్న పోతన్న

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: ఆస్ట్రేలియాలో ఉంటున్న తన కూతురు సాయిప్రియ జన్మదినం సందర్భంగా ఓ తండ్రి అన్నదానం చేసి పేదల ఆకలి తీర్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి మస్కరి పోతన్న రిమ్స్ ఆవరణలోని సత్యసాయి నిత్యాన్నదాన కేంద్రంలో కుటుంబంతో కలిసి పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల కోసం ఆర్భాటాలకు పోకుండా డబ్బు వృథా చేయకుండా అవసరమైన ప్రదేశాల్లో సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు.

రిటైర్డ్ సీఆర్‌పీఎఫ్ జవాన్‌కు స్వాగతం

గుడిహత్నూర్, అక్టోబరు 2: మండలంలోని తోషంకు చెందిన వైద్యనాథ్ ఉద్యోగ పదవి విరమణ చేసి తన సొంత గ్రామానికి చేరుకున్న సందర్భంగా ఆయనకు గ్రామస్తులు బుధవారం స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఉన్న కొమురంభీమ్, అంబేద్కర్, అన్నా బావు సాఠే విగ్రహాలకు పూలమాలలు వేశారు. బస్టాండ్ నుంచి తోషం వరకు శోభా యాత్ర నిర్వహించారు. జై జవాన్ అనే నినాదాలు చేయడంతో ఆయనకు అభివాదం చేస్తూ శోభాయాత్ర ముందుకు సాగుతూ తోషం చేరు కుంది. అనంతరం జవాన్ దంపతులకు గ్రామస్తులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, మాజీ సైనికుడు సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.

బాసరకు ఉత్సవ శోభ

● నేటి నుంచి అమ్మవారి సన్నిధిలో దసరా వేడుకలు


ఏర్పాట్లపై ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సమీక్ష

బాసర, అక్టోబర్, 2: ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర సరస్వతీ అమ్మవారి నిలయం దసరా వేడుకలకు సిద్ధమైంది. గురువారం నుండి దసరా పర్వదినం వరకు సాగే ఈ ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 9 రోజుల పాటు సాగే ఈ వేడకలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక ఇతర సుదూర ప్రాంతాల నుండి భక్తులు వస్తుంటారు. ఆలయంలో జరిగే ఉత్సవాల్లో ప్రధానమైనది కావున ఎప్పటిలాగే ఏర్పాట్లు చేశారు. అదనపు క్యూలైన్లను నిర్మించారు. ఆలయ పరిసరాలన్నింటిని శుభ్రపరిచి ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలు మండపాలు, అతిథి గృహాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవాల్లో ప్రధానమైన మూలనక్షత్రం రోజు భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. అక్షర శ్రీకార పూజలు జరిపించేందుకు భక్తులు పోటెత్తుతారు. ఆరోజు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వీఐపీ దర్శనాలు రద్దు

మూల నక్షత్రం రోజు అక్షర శ్రీకార పూజల కోసం శుభదినం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు ఇక్కడ సరియైన వసతులు లేకపోవడంతో భక్తులు ఇబ్బందుల పాలవుతున్నారు. అయితే ఈసారి వీఐపీ, సిఫారసు దర్శనాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అదేవిధంగా తొమ్మిది రోజుల పాటు అభిషేక పూజలు కూడా జరగవని అధికారులు ప్రకటించారు. కుంకుమార్చన, నిత్య చండి యాగం పూజలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అక్షర శ్రీకార పూజలు తప్ప భక్తులు నిర్వహించే మిగితా పూజలను రద్దు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తొమ్మిది రూపాల్లో అమ్మవారి దర్శనం

సరస్వతి అమ్మవారి దసరా ఉత్సవాల్లో తొమ్మిది రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. మొదటి రోజు శైలపుత్రి, రెండవ రోజు బ్రహ్మచారిణి, మూడవ రోజు చంద్రఘంట, నాల్గవ రోజు కుష్మాండ, ఐదవ రోజు స్కందమాత, ఆరవ రోజు కాత్యాయని, ఏడవ రోజు కాలరాత్రి, ఎనిమిదవ రోజు మహాగౌరీ, 9వ రోజు సిద్ధిదాత్రి రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు.

ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

దసరా నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై గురువారం ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సమీక్షించారు. దేవస్థాన అతిథి గృహంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. భక్తుల కోసం చేసిన ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. సుదూర ప్రాంతాల నుంచి అమ్మవారి వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని ఆదేశించారు. గత ఉత్సవాల్లో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏం చేస్తారో తెలియదు భక్తులకు మాత్రం కష్టాలు కలిగించద్దంటూ ఆలయ అధికారులను హెచ్చరించారు. మొత్తం ఆలయ పరిసరాలలో కలియ తిరిగి భక్తుల వసతులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఆలయ ఈవో విజయ రామరావు, బాసర ఎస్సై గణేష్, ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాఠక్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సారి మరిన్ని ఏర్పాట్లు చేశాం : ఆలయ ఈవో విజయరామారావు

ఈసారి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు చేశాం. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులు ఎదుర్కొన్న సమస్యలను గుర్తించి ఈ సారి ఏర్పాట్లలో మార్పులు, చేర్పులు చేశాం.. శాశ్వత వసతుల కొరత కారణంగా ఉన్న పరిస్థితులకు అనుగుణంగా తాత్కాలిక వసతులతో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం.

నేటి నుంచి దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

● ముస్తాబైన మండపాలు ● భారీ బందోబస్తు చేపట్టిన పోలీసు శాఖ



భైంసా, అక్టోబరు 2: పట్టణ పరిధిలోని దుర్గాదేవి మండలిలు గురువారం నుంచి జరిగే శరన్నవ రాత్రులకు సిద్దమయ్యాయి. అమ్మవారి ప్రతిమలను ప్రతిష్ఠించేందుకు గాను మండలిల సభ్యులు పోటాపోటీగా ఏర్పాట్లు చేపట్టారు. ఒక మండలిని మించి మరో మండలిలు మండపాలను సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. అందమైన అకృతులతో డెకోరేషన్లు చేశారు. విద్యుత్ దీపాలను ఆలంకరించి శోభయమానంగా తీర్చిదిద్దారు. 25 కు పైగా భారీ సైజు విగ్రహలను ప్రతిష్ఠాపనకు గాను తీసుకవచ్చారు. గురువారం అమ్మవారి విగ్రహాలు కొలువు తీరనున్నాయి. ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గాను మండలిల సభ్యులు ఏర్పాట్లు పూర్తిచేసుకున్నారు. నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను ప్రణాళికలను సిద్ధం చేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టేందుకు మండపాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

● పర్వదిన వేడుకలకు భారీ బందోబస్తు

మతకల్లోలిత ప్రాంతంగా ముద్రపడ్డ భైంసా పట్టణ పరిధిలో దుర్గాదేవి నవరాత్రి వేడుకలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావీయకుండా ఉండేందుకు గాను పోలీసు శాఖ భారీ బందోబస్తు చర్యలు చేపట్టింది. గతంలో చోటు చేసుకున్న వివిధ దురదృష్టకమైన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికబద్ధమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ఏఎస్పీ అవినాష్ కుమార్ నేతృత్వంలో పట్టణ సీఐ గోపినాథ్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. పట్టణంలోని 26 వార్డులను 3 జోన్లుగా, 7 సెక్టారులుగా విభజించి భద్రతా చర్యలు చేపట్టారు. పట్టణ పరిధిలోని సమస్యాత్మక, వివాదాస్పద ప్రాంతాలతో పాటు ప్రధాన కూడలీలు , ఆలయాలు, ప్రార్ధన మందిరాల వద్ద మొత్తం 27 పోలీసు పికెటింగ్‌లను ఏర్పా టు చేశారు. వీటితో పాటు 4 పెట్రోలింగ్ టీంలు నిరంతరం పర్యవేక్షణ జరుపు తున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసులు వేడుకల ప్రక్రియ ముగిసేంత వి. [illegible] నిర్వహించుతారు. ఒక్కో జోన్ పరిధిలో ప్రత్యేక అధికారిగా ఎస్ఐ, ఎఎస్ఐ, నల్గు రు పోలీసు కానిస్టే బుళ్ల బృందం రౌండ్ ది క్లాక్ పర్యవేక్షిస్తు న్నారు. అన్ని ప్రాంతాల్లోనూ ప్రతి నిత్యం డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీంలు తనిఖీలు, పరిశీలనలు చేపట్టనున్నాయి. అతి సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా కెమెరాలతో నిరంతరం పరిశీలనలు జరుపనున్నారు.

జాతిపితకు నిర్మల్‌జిల్లాలో ఘన నివాళులు

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 2 : జాతిపిత మహాత్మాగాంధీని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన బాటలో నడవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆమె గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళుల ర్పించారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్‌అహ్మద్, కిషోర్‌కుమార్, డీఆర్వో భుజంగరావు, ఏవో సూర్యారావు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ పార్క్‌లో మున్సిపల్ చైర్మన్ జి.ఈశ్వర్, డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కమిషనర్ సీవీఎన్ రాజు, కౌన్సిల్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు నివాసంలో మహాత్ముడికి ఘన నివాళులర్పించారు. శ్రీహరిరావు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి స్వాతంత్ర్య సాధనలో గాంధీ చేసిన త్యాగాలు స్మరించుకున్నారు. నాయకులు వాజిద్ అహ్మద్, నాందేడపు చిన్ను, ఎంబడి రాజేశ్వర్, భీమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఎస్పీ జానకి షర్మిల క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ జయంతిని నిర్వహించి నివాళులర్పించారు. గాంధీపార్క్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రాజేందర్, రాంనాథ్, ఆడెపు సుధాకర్, మేడిసెమ్మె రాజు, సామ రాజేశ్వర్ రెడ్డి, సాధం అరవింద్, విలాస్, తదితరులు పాల్గొన్నారు.


గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీహరిరావు

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నిర్మల్ అర్బన్, అక్టోబరు 2 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం అండర్- 14 క్రికెట్ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరై, క్రీడాకారుల పరిచయం చేసుకున్నారు. అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ పీడీ భూమన్న, పలువురు పాల్గొన్నారు.

పూలాజీబాబా ధ్యాన కేంద్ర వార్షికోత్సవం

నిర్మల్ కల్చరల్, అక్టోబరు 2 : జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని నగర్‌లోని పూలాజి బాబా ధ్యాన కేంద్ర 23వ వార్షికోత్సవం బుధవారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ దంపతులు పూజలు చేశారు. భక్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ జాగుర్త దివస్‌లో భాగంగా బుధవారం నిర్మల్ పట్టణ బస్టాండ్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సైబర్ క్రైమ్ ఇన్స్‌పెక్టర్ రమణారావు, ఎస్సై రాజేశ్వర్ గౌడ్ ఆన్‌లైన్ మోసాల గూర్చి వివరించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

దిలావర్‌పూర్, అక్టోబరు 2 : గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లోని పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వచ్ఛత హీసేవ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరిచిపోలేనివని ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీవో గోవర్ధన్‌లు పేర్కొన్నారు.

ఉపాధి హామీ పనుల ప్రణాళిక సిద్ధం చేయాలి

దిలావర్‌పూర్, అక్టోబరు 2 : ఉపాధి హామీ పథకం 2025-2026 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే పనుల ప్రణాళికలను సిద్ధం చేయాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో దివ్యరెడ్డి అన్నారు. బుధవారం సిర్గాపూర్‌లో జరిగిన గ్రామసభలో మాట్లాడారు. రూ. 10.68 కోట్ల లేబర్ బడ్జెట్ పనుల ప్రణాళిక తయారు చేయాల్సి ఉందన్నారు. అందుకోసం అక్టోబరు 2వ తేదీ నుంచి ఈ నెల 30వ తేదీ వరకు 12 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించాల్సి ఉందన్నారు. పనుల ప్రణాళిక రూపొందించి ఉన్నతాధికారులకు సమర్పించను న్నట్లు ఆమె పేర్కొన్నారు.

అవగాహన సదస్సు

నర్సాపూర్(జి), అక్టోబరు 2 : మండల కేంద్రంలోని బోయివాడ హనుమాన్ మందిరం వద్ద బుధవారం ఎస్సై మునిగెల హన్మండ్లు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన దుర్గా నవరాత్రులు, సైబర్ క్రైమ్, సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కుంటాల, అక్టోబర్ 2: మండలంలోని విట్టాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సుధాంరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా బుధవారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శించారు. ఈయన వెంట స్థానిక యూత్ నాయకులు ఇంద్రా రెడ్డి తదితరులు ఉన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోండి

2021 సంవత్సరానికి ముందు డిగ్రీ పూర్తి చేసుకున్న గ్రాడ్యుయేట్ ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ముథోల్ ఇన్‌చార్జీ జక్కుల గజేందర్ బుధవారం అన్నారు.

ANDHRAJYOTHY
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 35.3 : కనిష్ఠం 24.7
ఆంధ్రజ్యోతి
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
3
గురువారం 3 అక్టోబరు 2024



డీఎస్సీ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: డీఎస్సీ 2024కి సంబంధించిన అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో ప్రశాంతంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మెసేజ్‌లు, ఈ మెయిల్ సమాచారం వచ్చిన అభ్యర్థులు తమ ధ్రువ పత్రాల పరిశీలనకు డైట్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు వారి ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ ప్రక్రియను డీఈవో ప్రణీత పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



జిల్లాలో అంతర్ పంటగా సాగు చేస్తున్న గంజాయి (ఫైల్)

గుట్టుగా గంజాయి సాగు!

- జిల్లాలో అంతర్‌పంటగా గంజాయి సాగు
- గుట్టుచప్పుడుకాకుండా హైదరాబాద్‌కు తరలింపు
- పట్టుబడిన రైతులకు ప్రభుత్వ పథకాల నిలిపివేత
- తప్పించుకుంటున్న అసలు సూత్రధారులు
- గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించని అధికారులు





"జిల్లాలో గంజాయి గాటు గుప్పు మంటోంది. అంతర్ పంటగా సాగవుతున్న గంజాయిని మహారాష్ట్రకు ఎగుమతి చేస్తూ.. విచ్చల విడిగా విక్రయాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మారుమూల గ్రామాల్లో సాగు చేస్తున్న గంజాయిని స్మగ్లర్లు అదును చూసి జిల్లా సరిహద్దులను దాటిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా వారం రోజుల క్రితమే జిల్లా మీదుగా మహారాష్ట్రకు గంజాయి నిల్వలను తరలిస్తున్న కంటైనర్‌ను తలమడుగు మండలంలో పోలీసులు పట్టుకున్నారు. ఏటా జిల్లాలో గంజాయి నిల్వలు పట్టుబడుతున్నా.. అడ్డుకట్ట మాత్రం పడడం లేదు."

ఆదిలాబాద్, అక్టోబరు2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గంజాయి దందా గుట్టుగా సాగుతోంది. రహస్యంగా అంతర్‌పంటగా సాగు చేసిన గంజాయి మొక్కలు కోతదశకు రావడంతో గంజాయి సాగు గుట్టురట్టవుతోంది. మారుమూల గ్రామాల్లో అమాయక రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న కొందరు స్మగ్లర్లు పత్తి, కంది పంటలలో గంజాయి మొక్కలను సాగు చేయిస్తున్నారు. ఏదో ఆశచూపడంతో గంజాయి స్మగ్లర్ల ఉచ్చులో పడుతున్న రైతులు అధికారుల తనిఖీల్లో పట్టుబడుతు కటకటాల పాలవుతున్నారు. తాజాగా ఇచ్చోడ మండలం గుబ్బ గ్రామానికి చెందిన మాణిక్‌రావ్ అనే రైతు అంతర్‌పంటగా సాగు చేస్తున్న గంజాయి మొక్కలను పోలీసులు దాడులు చేసి ధ్వంసం చేశారు. గతంలోనూ మారుమూల గ్రామాల్లో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడంతో గుట్టల కొద్ది గంజాయి మొక్కలు బయటపడిన దాఖలాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్ మండలం, బజార్‌హత్నూర్, బోథ్, భీంపూర్, తలమడుగు, ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో భారీగా గంజాయి మొక్కలు బయటపడిన సందర్భాలు ఉన్నాయి. అలాగే వారం రోజుల క్రితమే జిల్లా మీదుగా మహారాష్ట్రకు గంజాయి నిల్వలను తరలిస్తున్న కంటైనర్‌ను తలమడుగు మండలంలో పోలీసులు పట్టుకున్నారు. ఏటా జిల్లాలో గంజాయి నిల్వలు పట్టుబడుతున్నా.. అడ్డుకట్ట మాత్రం పడడం లేదు. ఇన్నాళ్లు గుట్టుచప్పుడుకాకుండా సాగిన దందా వెలుగులోకి రావడంతో పోలీసులు మరింత అప్రమత్తమవుతున్నారు. దీంతో జిల్లా సరిహద్దులపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. పోలీసుల కదలికలను పసిగడుతున్న స్మగ్లర్లు అడ్డదారుల్లో గంజాయిని తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు.

రహస్యంగా ఒప్పందాలు..

ఏటా పంటలను సాగు చేసే సమయంలోనే స్మగ్లర్లు అమాయక రైతులకు ఆశచూపుతూ రహస్యంగా ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఒప్పందం ప్రకారమే గంజాయి పంట చేతికి రావడంతో ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో పట్టుబడుతున్నారు. మారుమూల గిరిజన గూడెల్లో సంచరిస్తున్న గంజాయి ముఠాలు అమాయక గిరిజనులనే టార్గెట్ చేస్తూ గంజాయిని సాగు చేసేలా ఉచ్చులోకి దింపుతున్నారు. ఇప్పటి వరకు గంజాయిని సాగు చేస్తూ పట్టుబడిన వారంతా అమాయక గిరిజన రైతులే కావడం ఆందోళన రేపుతోంది. అలాగే గంజాయి సాగుతో పాటు నిల్వలను సరఫరా చేయడానికి అమాయకులకు డబ్బుతో ఎరవేస్తున్నారు. అయితే రైతులు పట్టుబడిన ప్రతిసారి అసలు సూత్రధారులు మాత్రం తప్పించుకుంటున్నారు. యువకుల ఆర్థిక పరిస్థితులు, ఇబ్బందులను ఆసరాగా చేసుకుంటూ గంజాయి స్మగ్లింగ్ ఉచ్చులో దింపుతున్నారు. రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో పోలీసులకు పట్టుబడుతూ అమాయక యువకులు గోసపడుతున్నారు. కొన్నేళ్లుగా గంజాయి వ్యాపారం లో ఆరి తేరిన బడా వ్యాపారులు తెరవెనక ఉండి ఈ దందాను సాగిస్తున్నట్లు తెలుస్తోంది. గంజాయి సాగు, రవాణాలో మరింత లోతుగా దర్యాప్తు జరిపితే అసలు విషయం బయటపడే అవకాశం కనిపిస్తుంది.

ఆశపడితే గోసనే..

గంజాయిని సాగు చేస్తూ పట్టుబడిన రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం కింద అందించే రైతుబంధు పథకాన్ని నిలిపి వేస్తున్నారు. అలాగే బ్యాంకు రుణాలు కూడా తీసుకునే వీలులేకుండా పోతోంది. గంజాయి మొక్కలను సాగు చేసిన రైతులను కటకటాల వెనక్కి పంపిస్తున్నారు. దీంతో కుటుంబ పెద్దనే ఇంటికి దూరం కావడంతో బాధిత కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడుతున్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 50మందికి పైగా రైతులకు రైతుబంధు, పంట రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలను నిలిపి వేసినట్లు తెలిసింది. ఈ యేడుకూడా ఇద్దరు ముగ్గురు రైతులు గంజాయి మొక్కలను సాగు చేస్తూ పట్టుబడిన దాఖలాలు ఉన్నాయి. అయితే తాము ఉద్దేశ్యపూర్వకంగా గంజాయిని సాగు చేయడం లేదని ఏదో పంటలో మొలిచిన మొక్కలను కాపాడామంటూ రైతులు వాపోతున్నారు. కొంత మంది రైతులు కౌలుకు తీసుకున్న భూముల్లోనూ గంజాయి మొక్కలను సాగు చేయడంతో యజమానులకు కూడా ఇబ్బందికరంగా మారుతోంది. పంటలను సాగు చేసే సమయంలోనే అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించి ఉంటే గంజాయి సాగుకు అవకాశం లేక పోయేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



• ఇటీవల జిల్లా మీదుగా మహారాష్ట్రకు గంజాయి నిల్వలను తరలిస్తున్న కంటైనర్‌ను పట్టుకున్న పోలీసులు

చేతులెత్తేస్తున్న స్మగ్లర్లు..

మారుమూల గ్రామాల్లో గంజాయిని సాగు చేసే విధంగా రైతులతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్న స్మగ్లర్లు గంజాయి మొక్కలు పట్టుబడడంతో చేతులెత్తేస్తున్నారు. దీంతో అమాయక రైతులే జైలు పాలవుతున్నారు. జైలు నుంచి బయటకు తీసుకొచ్చేందుకు స్మగ్లర్లే పరోక్ష సహకారాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. ముందే అడ్వాన్సుల రూపంలో ముట్టచెప్పడంతో స్మగ్లర్ల వివరాలను బాధిత కుటుంబాలు బయటకు చెప్పేందుకు ముందుకు రావడం లేదు. దీంతో చేతికి మట్టి అంటకుండా అసలు సూత్రధారులు తప్పించుకుంటున్నారు. గంజాయి నిల్వలను స్మగ్లర్లకు ముట్టచెప్పేంత వరకు రైతులదే బాధ్యత అంటూ ముందే ఒప్పందం చేసుకుంటున్నారు. ఆ తర్వాత అదును చూసి జిల్లా సరిహద్దులను దాటిస్తూ అమ్మేసుకుంటున్నారు. గంజాయి రవాణాలోను అమాయక యువకులను దింపుతున్నారు. అంతా రహస్యంగానే జరుగుతున్న ఏటా జిల్లాలో గంజాయి సాగు, రవాణా గుట్టురట్టు కావడం కలకలం రేపుతోంది. గంజాయి మొక్కల నాణ్యత పరిశీలన, రైతులతో ఒప్పందాలు చేసుకునేందుకు ముఠాలు రహస్యంగా జిల్లాలోనే పర్యటిస్తున్నట్లు తెలిసింది. జిల్లా కేంద్రంలోనే మకాం వేస్తున్న స్మగ్లర్లు రహస్యంగా మారుమూల ప్రాంతాల్లో సంచరిస్తూ యథేచ్ఛగా తమదందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.



సంక్షిప్త సమాచారం



పాల్గొన్న డీఈవో

ప్రతీ పాఠశాలలో స్కౌట్ యూనిట్లు ఏర్పాటు చేయాలి : డీఈవో

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: ప్రతి పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేయాలని డీఈవో ప్రణీత సూచించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆదిలాబాద్ పట్టణంలో సర్వమత ప్రార్థన నిర్వహించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాగుణాన్ని పెంపొందించడానికి స్కౌట్ అండ్ గైడ్స్ పని చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి స్వామి, ఉపాధ్యాయులు ఆదినాథ్ పాల్గొన్నారు.

పోలీసుల క్రీడల్లో మత్తడిగూడ టీమ్‌కు మొదటి బహుమతి



అభినందిస్తున్న ఎస్సై మనోహర్

ఉట్నూర్, అక్టోబరు 2: జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో గుడిహత్నూర్ మండలంలో నిర్వహించిన డివిజనల్ లెవెల్ వాలీబాల్ పోటీల్లో ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడ టీమ్ మొదటి బహుమతి గెలుచుకుంది. మొదటి స్థానంలో గెలుపొంది మొదటి బహుమతి సాధించిన మండలంలోని మత్తడిగూడ టీమ్‌ని బుధవారం ఉట్నూర్ ఎస్సై మనోహర్ అభినందనలు తెలిపారు. మత్తడిగూడ క్రీడాకారులను మరింత ప్రోత్సహించడానికి వాలీబాల్ కిట్‌ను ఎస్సై మనోహర్ అందించారు. కార్యక్రమంలో ఏఎస్సై దిలీప్, హెడ్‌కానిస్టేబుళ్లు దాదేరావు, లక్ష్మీనారాయణ, కానిస్టేబుళ్లు మునీర్, నరేష్ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

బోథ్, అక్టోబరు 2: మండలంలోని మర్లపల్లి గ్రామం సమీపంలో మంగళవారం రాత్రి విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొంది. ఈ ఘటనలో కారు ధ్వంసం అయింది. అయితే కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదు.



విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ

- అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి
- ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండగని అదనపు కలెక్టర్ శ్యామలదేవి పేర్కొన్నారు. బుధవారం ఆదిలాబాద్‌లోని విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మావల: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమే బతుకమ్మ పండుగ అని అడిషనల్ కలెక్టర్ శ్యామలదేవి పేర్కొన్నారు. బుధవారం విద్యార్థి కళాశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి కళాశాల ఆవరణలో బతుకమ్మ పాటలమధ్య ఆడి పాడారు. విద్యార్థినుల ఆట, పాటలతో కళాశాల ప్రాంగణం కోలాహలంగా మా రింది. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బి.ప్రభాకర్‌రెడ్డి, ఏవో భీమాదేవి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

భోథ్ : మండలంలో బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజున ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలను తీరక్క పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలు, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ వేడుకలో పాల్గొన్నారు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఆదిలాబాద్ రూరల్, అక్టోబరు 2: స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కార్మికులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జోగుప్రేమేందర్, కమిషనర్ ఖమర్ అహ్మద్ కార్మికులను శాలువాలతో సన్మానించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్ట లేనివని పేర్కొన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛతకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్య క్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

భోథ్ : మండలంలోని గ్రామంలో బుధవారం మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా గ్రామకార్యదర్శి కాశీరాం పారిశుధ్య కార్మికులు కట్కూరి భూమన్న, రమేష్‌లను శాలువాలతో సన్మానించారు. కార్య క్రమంలో శ్రీనివాస్, నాని, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల చదువులకు భరోసా

- ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాల భవనం ప్రారంభోత్సవం

ఇంద్రవెల్లి, అక్టోబరు 2: మారుమూల ఆదివాసీ గిరిజన బీద విద్యార్థులకు చదువు భరోసాగా ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు కల్పిస్తున్నాయని జిల్లా ఎంపీ గోడం నగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లు అన్నారు. బుధవారం ఉట్నూర్ ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాతో కలిసి మండలంలోని పాటగూడ గ్రామం సమీ పంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠ శాల నూతన భవన ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. రిబ్బన్‌కట్ చేసి పాఠశాల భవనాన్ని ప్రారం భించారు. అనంతరం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశం గదిలో జ్యోతి ప్రజ్వలన చేసి వారు మాట్లాడారు. ఏజెన్సీ ఆదివాసీ గ్రామాల్లో అత్యధికంగా ఆదివాసీ కుటుంబాలు నివసిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా బలోపేతం చేసే క్రమంలోనే కేంద్ర, ప్రభుత్వ భాగస్వామ్యంతో సకాల సౌక ర్యాలతో ఆధునిక హంగులతో కూడిన ఏక లవ్య పాఠశాలను అందుబాటు లో తీసుకురావడం జరిగిందన్నారు. ఈ సం దర్భంగా పాఠశాలలో తాగునీటి సమస్యను తల్లి దండ్రులు ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ దృష్టికి తీసుకెళ్లగా సం బంధిత అధికారులతో మాట్లాడి వెంటనే తాగునీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో గురుకులం ఆర్‌సీవో కాంబ్లే అనిల్, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప్ యాదవ్, వైస్ ప్రిన్సిపాల్ రేఖారాణి, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.



భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే

ఖైదీలు పరివర్తన చెందాలి : కలెక్టర్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ రూరల్, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవంలో కలెక్టర్ రాజర్షిషా, ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్ రావ్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ బి.సౌజన్య, అదనపు ఎస్పీ సురేందర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జైల్‌లోని ఖైదీలు పరివర్తన చెంది మంచి వైపు అడుగులు వేయాలని, మనిషి పుట్టుకతో ఎలాంటి నేరాలు చేయరని ఆవేశాన్ని తగ్గించుకుని జీవించినప్పుడే సమాజంలో గౌరవంగా జీవించగలమన్నారు. జైలులో ఉన్న వారందరూ నేను ఖైదీని కాదు అనే ఆలోచన చేసి పూర్తిగా పరివర్తన చెంది బయట ప్రపంచానికి రావాలన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ అహింసతోనే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. ఎలాంటి హింసాత్మకమైన సంఘటనలు లేకుండా స్వాతంత్రం తెచ్చారన్నారు. ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణం, మెనూ ప్రకారం ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి బుధవారం కౌన్సెలింగ్ జరుగుతుందని, సైకాలజిస్ట్‌లను నియమించడం జరిగిందన్నారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి మాట్లాడుతూ గాంధీజీని స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో మెలగాలని, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడలు ఆటలలో ఇండోర్ (క్యారమ్స్, చదరంగం, స్నేక్ అండ్ ల్యాడర్, లూడో, తదితర ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యాధికారి కృష్ణ, జిల్లా సూపరిండెంట్ అశోక్ పాల్గొన్నారు.

వృద్ధులకు విలువ ఇవ్వాలి : ఆర్డీఓ ఆదిలాబాద్

ఆదిలాబాద్‌అర్బన్, అక్టోబరు 2: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సెడ్స్ వృద్ధాశ్రమంలో వేడుకలను నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా ఆర్డీఓ పాల్గొన్నారు. వృద్ధులకు, ప్రజలకు వయోవృద్ధుల సంరక్షణ కోసం ప్రభుత్వం వారి చట్టాలు వాటి అమలు చేసే విధానాలు వృద్ధులు ఇబ్బందుల్లో ఉన్నట్లయితే డివిజన్ స్థాయిలో ఉన్న ఆర్డీఓతో సం ప్రదించాలన్నారు. ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఇం దులో కళాకారులు రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీగంగేశ్వర్, సెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆర్.సురేందర్ పాల్గొన్నారు.